## జీవిత చిత్రణ :

డోల్‌పూర్‌లో జమీందారు ఇంట పెండ్లి జరుగుతూంది. అక్కడ పుత్లీబాయి నాట్యం చేయవలసి వుంది గ్లాసులైట్లు ప్రకాశవంతంగా వెలుగుతున్నాయి. గ్రామ ప్రజలంతా అక్కడ చేరారు. పుత్లీ యొక్క పాదాలు వేదికపై నిలబడకుండా నాట్యం చేస్తున్నాయి తనకు లెక్కలేనన్ని బహుమతులు దొరుకుతాయని పుత్లీకి తెలుసు. తనకు ప్రియమైన మధురమైన అనేక గేయాలను పాడుతూ నాట్యంచేస్తూ వుంది.పుత్లీబాయి. తన సంగీతానికి నాట్య సామర్థ్యానికి తానే పరవశురాలై నాట్యం చేస్తూవుంది తబలా ఉప్పుకళతో తాళం వడుతూ వుంది.

అకస్మాత్తుగా ఎక్కడో తుపాకి కాల్పులు వినిపించాయి. ఒక శవం నేల కొరిగింది గ్లాసులైట్లు ఆరిపోయాయి సారంగిణి తబలాను వాయిస్తున్న ఉస్తాదులు మటుమాయమైయ్యారు. పుత్లీ కన్నుల ముందే కారుచీకట్లు కమ్ముకొన్నాయి. ఆ కారు చీకట్లో రెండుబలమైన హస్తాలు ఆమెను పట్టుకొని లాగి. పైకి ఎత్తినది మాత్రం తెలుసు - పుత్లీకి. మరు నిమిషంలో ఒక సుందర పురుషుని ముఖం తన ముఖానికి సమీపంగా రావటం, అతని శ్వాస తన ముఖంమీద పడటం అనుభవించటం, చూడటం జరిగింది - పుత్లీబాయి కేక వేయాలని ప్రయత్నిస్తే ఆమెకు గొంతు పెగలలేదు. ఆమె అధరాలపై ఆ యువకుని పెదవులు హత్తుకొనివున్నాయి. క్షణంలో ఆ యువకుడు ఆమెను తన గుర్రంపై ఎక్కించుకొని అరణ్య ప్రాంతంవేపు వెళ్ళిపోయాడు తరువాత జరిగిన ఘటనలు పుత్లీకి గుర్తులేవు

* * *

బర్‌బయీ గ్రామం నుండి అస్కరీ బాయి తనతల్లితో ఆగ్రాకు చేరుకొంది. అప్పుడు అస్కరీ చాల చిన్నపిల్ల ఆమె పెరిగి పెద్దదైనదిగూడా ఆగ్రాలోనే. మంచి యవ్వనం- అందం- తీయని కంఠం- శుభ్రమైన పాదాలుగల అస్కరీబాయి పుష్టిగా వుండేది ఆ రోజులలో మంచి విలువైన కంబళ్ళపై తబలాతాళానికి తగినట్లుగా అస్కరీబాయి పాదాలు నాట్యమాడుతూవుంటే. అక్కడచేరినవారు శెహభాష్ భలే అంటూ తమ పొగడ్తలను తెలియజేసేవారు వారి చేతులలో మధుపాత్రలు వుండేవి. కన్నులు విరహతాపంతో నిండివుండేవి. ఆగ్రా లక్నో, కాన్పూరు మొదలైన పట్టణాలలో ఆమె కచ్చేరీలు సాగుతూవుండేవి రహమాన్‌ఖాన్ సారంగి వాయిద్యాన్ని అనుసరించి పాడేపాటను ఆమె తన ఈ జీవితంలో మరువదు.

అస్కరీబాయికి - పుత్లీ తారా అనే ఇద్దరు



కూతుళ్ళ పిల్లలను పెంచి పెద్దవారినిచేసే బాధ్యత ఆమెమీద పడింది. వారిద్దరికి పెద్ద ఉస్తాదులను ఏర్పాటుచేసి పాట నాట్యం నేర్పించింది. తారకూ యీ పాప జీవితం ఇష్టంకాలేదు

పుత్లీ స్వభావం మరో విధంగా వుండేది ఆమెది పచ్చటి శరీరం తియ్యటి కంఠం ఎవరినైన ఆశ్చర్య చకితులనుచేసే నాట్యంలోగల సామర్థ్యం - ఆమెకు అబ్బాయి పుత్లి పాటకు వివశులైన వారనేకమంది. అల్‌హా ఊదల్ అనే కావ్యగీతాలను (వీరుల కథలతో నిండినవి) పాడటంలో ఆమెకు సాటి మరె వరూలేరు. వివాహ కార్యాలలో అల్‌హా పాడటం అలవాటు. పుత్లి యీ విధంగా అభివృద్ధి చెందుతూ వుంటే పోలీసు ఉద్యోగులకళ్ళు ఆమెచుట్టూ తిరు గుతూ వుండేవి ఇది గమనించిన అస్కారి - తన కూతుళ్ళను వెంటబెట్టుకొని మొదట తన స్వంత గ్రామమైన కన్నౌజ్‌కు తరువాత మొరేనా గ్రామానికి వెళ్ళింది పుత్లికి ఒకకూతురు వుండేది. ఆమెపేరు తన్నేబా.

* * *

సుల్తాన్‌సింగ్ స్త్రీలను అసహ్యించుకొనేవాడు అన్ని కీడులకు స్త్రీసే కారణమని. బందిపోటు దళాలలోనికి స్త్రీలను అనుమతించరాదని నిర్ణ యించినవాడు - సుల్తాన్‌సింగ్. అతడి వీరత్వాన్ని అందాన్నిచూసి మోహించి అతణ్ణి వెదుక్కొంటూ అనేకమంది స్త్రీలు వచ్చేవారు. వారి చాపల్యానికి నవ్వి తిరిగి వెనక్కు పంపేసేవాడు. స్త్రీ అనే అడవితీగ పనలను చుట్టుకొంటె పతనం నిశ్చయ మని అప్పుడప్పుడు అంటుండేవాడు- సుల్తాన్‌సింగ్.

అతణ్ణి తన సంగీతంచేత సౌందర్యంచేత నాట్యంచేత వశపర్చుకొంది- పుత్లీబాయి. ఆమె చూపుల తూపులకు సుల్తాన్‌సింగ్ లొంగిపోయాడు. ఆమెను మరచిపోవాలని ప్రయత్నించినా లాభం లేకపోయింది అతడితో పరిచయంలేదు. మాట్లాడలేదు అయినా - అతణ్ణి ఆకర్షించుకొంది పుత్లీబాయి ఈ పరిస్థితులలో జమిందార్ యింట వివాహంలో పుత్లిని చూడటానికి బయలుదేరాడు- సుల్తాన్‌సింగ్. తరువాత ఆమెను ఎత్తుకుపోయిన విషయం అందరికి తెలిసినదే


పుత్లీబాయిని తన దళం దాకకు తీసుకొనివచ్చి నప్పుడు అతడి మిత్రులలో గుసగుసలు బయలు దేరాయి. అయితే- సుల్తాన్ క్రోధపూరిత నేత్రాల ముందు ఆ గుసగుసలు సద్దు మణిగాయి.

సుల్తాన్‌ను చూసి పుత్లి భయపడింది అతడి ప్రేమపూరిత ఆదరణ అతడు యిచ్చిన మధువు మత్తు- ఆమె వశీకరణకు కారణాలు. ఆనాటి రాత్రి సుల్తాన్‌సింగ్ దళంలో అద్భుతమైన నాట్యం పొద్దు పొడిచే వరకు సాగింది

ఇరవైమూడు సంవత్సరాల వయస్సుకల పుత్లి తన తల్లిమాదిరిగా బాయి గాకుండా బందిపోటుగా మారిన కథ ఇదే బాయి అంటే - నాట్యం పాట వృత్తిగా పెట్టుకొని డబ్బు కొరకు తమ దేహాలను విక్రయించుకునేవారు

బందిపోటుగానే వుండి-ఆమె ? సుల్తాన్‌యొక్క ప్రేయసిగా ఆ దళానికి రాణిగా అయింది తనకు జరిగే సకల మర్యాదలు దళంకి రాణి జరగాలని ఆజ్ఞాపించాడు - సుల్తాన్. దళంలోని వారందరూ నాటుసారాయిని సేవిస్తుంటే పుత్లీకి గాను సీమ సారాయిరప్పించబడేది. ముఖానికి పౌడరు పెద వులకు రంగు వివిధ రకాలైన దుస్తులు, నగలు మొదలైనవి తీసుకు రాబడ్డాయి.

ఎన్నిరోజులు యీవిధంగా ఖర్చుపెడుతూ వూర కనే కూర్చుండటం? చేతిలోనిడబ్బు హరించి పోయింది సుల్తాన్‌కు డబ్బు అవసరమైంది అతడు తన హనీమూన్‌ను ముగించుకొని, తిరిగి తన పాతజీవితానికి తలపడ్డాడు వాటినిచూసి పుత్లీ బాయి గడగడ లాడింది. రక్తాన్ని చూసి కెవ్వుకేక పెట్టింది సుల్తాన్‌ను విడిచి పారిపోవటానికి ఆమె అనేకసార్లు నిశ్చయించుకుంది. దోపిడీలను పూర్తి చేసుకుని తిరిగివచ్చే సుల్తాన్ ఆమెనితన హృద




యానికి చేర్చుకొని. పుత్లీ నీవు నా రాణివి నా సర్వస్వమూ నీదే అంటుంటె ఆమెకు - అతణ్ణి నివగించుకోవటంగాని అతణ్ణి వదలి పారిపోవ టంకానీ అసాధ్యమైన పనులయ్యాయి.

పగటిపూట చూసిన ఘోర దృశ్యాలు రాత్రిపూట కూడా ఆమెకు కనిపించ సాగాయి. పెద్దగా గొంతెత్తి కేకపేయటం కూడ జరిగేది ఆమెకు అరణ్యజీవితం అసహ్యమనిపించింది "నన్ను వెళ్ళనీ సుల్తాన్ నేను నాయింటికి వెళ్ళిపోతాను. అంటూ ప్రాధేయపడింది - పుత్లీ నీవు లేకపోతే నేను చచ్చిపోతాను అనేవాడు-సుల్తాన్. అయితే - పుత్లీ అతణ్ణి విడిచిపెట్టలేదు కాని ఆమె తనవిడు దలకొరకై అతణ్ణి యాచిస్తానే వుండేది. చివరకు సుల్తాన్ ఆమె కోరికను అంగీకరించాడు. పుత్లీని మొరేనా నగర పొలిమేరల దగ్గర విడిచిపెట్టి అన్నాడు పుత్లి తిరిగి మరోసారి జాగ్రత్తగా ఆలోచించు నిన్ను సమాజం ఆహ్వా నించదు. నీవు వెళ్ళటం వృథా. నాతో తిరిగి వచ్చేయ్ పుత్లికి ఎకబాటు కష్టమనిపించింది. గర్భంలో సుల్తాన్ వారసత్వం పెరుగుతూవుందని అప్పుడు మాత్రమే తెలియజేసింది సుల్తాన్‌కు - పుత్లీబాయి

పుత్లి మొరేనాకు తిరిగివచ్చినప్పుడు తల్లి సోదరి ఆమెను ఆదరంతోనే స్వీకరించారు. ముగురూ కూర్చుని కుటుంబ విషయాలను గురించి మాట్లాడు తుండగా పోలీసులు ఆ యింటిలోనికి ప్రవేశిం చారు. పుత్లిని పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయారు. సుల్తాన్ జాడలను గురించి తెలియజేయమన్నారు. ఆమె చెప్పటానికి తిరస్కరించటంచేత తాపులు - తన్నులు లభించాయి ఇంటికి తిరిగి వచ్చిన పుత్లీ శరీరం బూటు తాపుల దెబ్బలతో నిండిపుంది అంత టితో పోలీసులు విడిచిపెట్టినట్టు లేదు. తిరిగి తిరిగి ఆమెను స్టేషన్‌కు పిలిపించి - పగలు రాత్రనక అనేక ప్రశ్నలను వేస్తూ వచ్చారు. వత్తిడిచేశారు. ఆమె ఏమిచేయగలదు? సమాజంలో తనకు స్థానం లేదని సుల్తాన్ చెప్పిన యథార్థం ఇప్పు డామెకు అర్థమైంది తన పరిస్థితిని తెలుసుకొని బాధపడింది. సుల్తాన్‌యొక్క ప్రేమ ఆదరణ ఆమె హృద యంలో మొలకలెత్తి అణగిపోయింది. పుత్లి నీవు నారాణివి అన్న సుల్తాన్ యొక్క మాటలు ఆమె చెవులలో యింకా గింగురుమంటూనే వున్నాయి.

ఎంతకాలమైనా ఏ మార్పులేకుండా ఎలా ప్రవహి స్తుందో అదే విధముగా సాగె తన తల్లియొక్క జీవితం పుత్లికి అంతగా నచ్చలేదు అరణ్యాల లోను పర్వతాలలోను తిరిగి ప్రతిరోజు భయంకర మైన అద్భుతాలను అనుభవిస్తూ వచ్చిన బందిపోట్ల జీవితం- ఒకవేళ నిద్రపోయేటప్పుడు యీ రెండు జీవితాలతో తన జీవితాన్ని పోల్చుకొనేది సుల్తాన్ సింగ్ అతడి అనుచరులు చూపే గౌరవ మర్యా దలు సుల్తాన్‌కు కుడిభుజంగావుండే బాబూలోకరి యొక్క అపాయత కోర్కెలతో నిండినకళ్ళు. ఇవన్నీ ఆమె జ్ఞాపకానికి వస్తాయి. బాబూలోకరి యొక్క ద్రోహాన్ని తలచుకొంటె ఆమె గుండెలు దడదడ లాడుతాయి. మద్యంయొక్క మత్తులో నున్నప్పుడు సుల్తాన్ లేనిసమయంలో బాబూలోకరి వ్యవహరించే పద్ధతిని తలచుకొంటె నమ్మక ద్రోహి వంచకుడు అంటూ మనస్సులో తిట్టి పోసుకొనేది ఆమెను చెరచటానికి చూశాడు ఆ బాబూలోకరి. సుల్తాన్ దగ్గరకు తిరిగి వెళ్ళినప్పుడు అన్ని విషయాలను అతడితో చెప్పాలనుకొంది. ఆమె. సుల్తాన్ నమ్మడు. అయినాసరే చెప్పాలను కొంది

తిరిగి అరణ్య జీవితం గడపాలనే అభిప్రాయం ఆమెలో రోజు రోజుకు బలపడుతూ వచ్చింది. ఈ మధ్యలోనే ఆమె ఒక బిడ్డకు తల్లి అయింది. ఆమె ఆడపిల్ల రెండుమాసాలు గడిచిపోయాయి. ఒకనాటి రాత్రి బార్పయీ గ్రామానికి కచ్చేరీ నిమిత్తం వెళ్ళింది - పుత్లీ ఆనే రాత్రి సుల్తాన్ ఆ గ్రామాన్ని చుట్టుముట్టాడు. అటు తరువాత

పుత్లిని ఎవరూ చూడలేదు.

తిరిగి సుల్తాన్ గుడారంలో ఉత్సవాలు జరగ సాగాయి. వాళ్ళ రాణి తిరిగి వచ్చిందికదా సుల్తాన్ ఆమెను దగరకు లాగుకొని గుండెకు అదుము కొన్నాడు ఇక ఒకరోజు కూడ నన్ను విడిచి వెళ్ళనని ప్రమాణముచేయి పుత్లీ అంటూ సుల్తాను అడిగాడు వెళ్ళనని ఆమెకూడ వాగ్దానం చేసింది.

పుత్లి కొత్త జీవితానికి అలవాటుపడ ప్రయ త్నించింది. దోపిడీ హత్యలు ఆమెకు అలవాటు కాసాగాయి. దేశాన్ని సర్వనాశనం చేసి తన్నూ సర్వనాశనం చేసుకొని దోపిడీదారులతోను హంత కులతోను ఒకటిగా చేరి తనంతట తాను సర్వ నాశనానికి తయారైంది ఈ నూతన జీవితం సుల్తాన్‌కు ఆనందాన్ని కలిగించింది. ఆమెను ఉత్సాహపరిచాడు. దోపిడీలకు అవసరమైన మెల కువలను నేర్చుకోమన్నాడు. తుపాకిని కాల్చటం నేర్చుకోమన్నాడు అయుధాల తర్ఫీదును ఆమె మూడు మాసాలు పొందింది త్వరలోనే గురిచూసి కాల్చటంలో ఆమె నైపుణ్యాన్ని పొందింది. బందిపోటుల రాణికి అవసరమైన సకలయోగ్యతలను వెను వెంటనే పొంద గలిగింది - పుత్లీ.

తన యవ్వనంలో పాడుతూ వచ్చిన పీడల గాథలు ఆమెను ఉద్రేకపర్చి పరాక్రమం వీరత్వా లకు పెనర్థాలు గ్రహించిన ఆమె - చట్టానికి వ్యతి రేక మార్గంలో వెళ్ళ నారింది. త్వరితగతిలోనే ఆమె అందులో నిమగ్నురాలైందని పుత్లిని గురించిన పోలీసువారి రిపోర్టు తెలియజేస్తుంది.

ఒకనాడు తమ పనిని ముగించుకొని సుల్తాన్ అతడి అనుచరులు తిరిగి వస్తున్నారు తమవెంట ఒక నిరుపరాధియైన ఆసామిని లాక్కువచ్చి. అతడిని తుపాకితో కాల్చమని చెప్పారు పుత్లికి - సుల్తాన్. పుత్లి ఆశ్చర్యపోయింది. భయపడింది. ఇటువంటి విషయాలలో తనను ప్రోత్సహించవద్దని చెప్పింది. సుల్తాన్ విడిచిపెట్టలేదు. నవ్వుచెప్పి చూశాడు. చివరకు కోపంతో ఆజ్ఞాపించాడు. చెట్టుకు బంధింపబడినఆసామి సంతాపవ్యక్తు లతో ఆమెను ప్రతిమాలుకోసాగాడు. చాలా గడ్డు సమస్య ఆమె తన మనస్సును దిటవుపర్చుకుంది.

తుపాకిని చేతిలోనికి తీసుకొంది. తలనిచూసి కాల్చు అన్నాడు సుల్తాన్ తూటాపేలింది-ఆసామి తల తునాతునకలైంది న్యాయశక్తి అయిన పుత్లీ బందిపోటురాలిగా హంతకురాలిగా తయారైంది. సమాజంలోనికి తిరిగి వెళ్ళటానికి అనుమతించని అలవాట్లు అబ్బాయి. ప్రజలను చంపటంలో ఆమెకు తీరని దాహం పెరిగింది స్త్రీలను పిల్ల లనుగూడ ఆమె విడిచిపెట్టలేదు ఆమె దుర స్వరూపాన్నిచూసి తుదకు సుల్తాన్‌కూడ గడగడ లాడాడు. ఆమె బలంతకానికి హద్దులేకుండా పోయింది

ఉన్నట్టుండి ఆమెకు పుట్టింటిమీదకు బుద్ధి పోయింది తన తల్లి సోదరి తన బిడ్డను చూడా లనేకోరిక కలిగింది మరునాడు దోపిడీకి ప్లాను వేయబడింది అన్ని ఏర్పాట్లు ముగించుకొని పథకప్రకారం పుత్లికి ఆశ కలిగింది. తన ఆశని పైకి తెలియ జేయటంవల్ల లాభము లేదనుకొంది సుల్తాన్ అంగీకరించడు పైగా తనపై మండిపడ తాడనిగూడ భయపడింది అతనికి చెప్పకుండా వెళిపోయి రెండు రోజుల తరువాత రావచ్చునను కొంది పుత్లీ

పొద్దు పొడిచింది బందిపోటులు దళంలోని వారు తయారవుతున్న సందడి పుత్లికి వినిపిం చింది పుత్లి త్వరపడు వేళయింది. అంటూ సుల్తాన్ పిలిచాడు. యింకా ఏం చేస్తున్నావు" అంటూ తొందర పెట్టాడు. తుపాకి శబ్దం వినిపిం చింది పోలీసులు ఎదురైతుండి - ఎదురైతిపారి పోండి అంటూ అరుపు వినిపించింది పుత్లి నీవుకూడా ఎదిరించి వారిలో అంటూ సుల్తాన్ అరిచేడు. పుత్లీ ఎర్వకారణ్యానికి పారిపోయి అదృశ్యమైంది.

ఎండెక్కుతూ వుండగా పుత్లీ అడవి నుండి బయటకు వచ్చింది - ఆమె ఎదుట పోలీసులు నిలిచి వున్నారు. ఆమెకు యేర్పడిన భీతిని సమాళించు కొంది నేనే పుత్లీనాయిని. నేను లొంగిపోవు న్నాను ఎక్కడికైనా రావటానికి తయార్ అంటూ ప్రశాంతంగానే చెప్పింది. పోలీసులు ఆమెను బంధించుకొని తీసుకొనిపోయారు. తాను చేసిన పని ఒప్పా తప్పా అని ఆలోచించుకోవటానికిగూడ ఆమెకు సాధ్యపడలేదు పోలీసులు విడిచిపెడితే కుటుంబంతో ఎక్కడికైనా పోయి జీవించా లను కొంది - పుత్లి

పుత్లీని మొదట ఆ గ్రామం నుండి తాష్‌గాజ్ అనేచోటవున్న పోలీస్ స్టేషన్‌కు తరువాత దేవ్ పూర్ కు తీసుకొని పోయారు రెండు షరతులపై జామీన్ మీద విడుదల కాగలిగింది-ఆమెను యింటికి పోవటానికి మాత్రం అనుమతించలేదు. ఆమెకు విధించిన షరతు లివి పుత్లి చెప్పేయిన్ తారసు కొన్ని రోజులు ఇన్‌స్పెక్టరుకు ఉంపుడుగత్తెగా అంగీక రించాలి. రెండవ షరతు-పుత్లి పోలీసు మేజె ంగా మారాలి సుల్తాన్‌సింగ్ కార్యక్రమాలను గురించి పోలీసులకు తెలియజేయాలని నాన ఆ షరతులో వుంది మొదటి షరతును ఆమె తిరస్కరించింది. తనకు యేర్పడిన దుస్థితి తన సోదరికి యేర్పడ గూడదని ఆమె అభిప్రాయం. రెండవ షరతుకు చూదాం అంది ఏ విధంగానైనా పోలీసులనుండి తప్పించుకోవటమే ఆమె ప్రధాన కర్తవ్యం. అంతకంటే ఆమెవలన సాధ్యమయ్యేదేమిటి?

ఇన్‌స్పెక్టరు గూడ అంత సులభంగా లొంగి పోయే మనిషిగాదు తార తనకు లభ్యంగాకపోతే. చివరకు పుత్లీనైనా తన కోర్కెను తీర్చాలన్నాడు. దానికి కూడా ఆమె అంగీకరించకపోతే తారను అపహరించాని ఆమెవున్న కోటను లాక్కుపస్తానని భయ పెట్టాడు మరో మార్గం లేక తననే ఇన్‌స్పెక్టరుకు అర్పించుటానికి అంగీ కరించింది - పుత్లీ అనృష్టంకొలది ఆరోజున ఇన్‌స్పెక్టరు అత్యవసర పనిమీద ఎక్కడికో వెళ్ళ వలసివచ్చింది. మరునాడు తాను తిరిగివచ్చిన తరు వాత తన్ను స్వీకరించాలని మరీచెప్పి ఇంటికి వెళ్ళాడు - ఇన్‌స్పెక్టరు.

మరునాడు ఉదయాన్న - తనకు లభ్యమయే ఆనందాన్ని తలచుకొని సొట్టలువేస్తూ బ్రాందీ బుడ్డ

# నేనూ మానవుణ్నే???

నేనొక మానవుణ్ని
నేనొక జీవుణ్ని
ఏనాడో బ్రదుకైన
గుండెల్లో దాగున్న
బడబాగ్ని జ్వాలల్లో
భస్మమైన ప్రాణాన్ని !
జీవిత పోరాటంలో
ఆశలనెడి అస్త్రాల
తాకిడికి ఓర్వలేక
తలవంచిన జీవుణ్ని
వ్యధిత హృదయుణ్ని!!!
విగత జీవుణ్ని
పదవికోసం - ధనంకోసం
మెప్పుకోసం గొప్పకోసం
త్యాగమనే తెరచాటున
స్వార్థమనే పాశానికి
బలిమైన తుచ్ఛుణ్ని
కంటి లేని కబోధిని !
అంతరాత్మ ఆవేదనలో
పరమాత్మను వెదుక్కొంటూ
కాలమనెడి సాగరంలో
దారి - తెన్ను కానలేక
ఎదురీత - ఈదలేక
జీవిత సుడిగుండాలలో
చిక్కుకొన్న - మూఢుణ్ని
కొరగాని - జీవుణ్ని !
నే నొక భగ్నజీవిని
నే నొక విగతజీవిని
ఎందుకూ - పనికిరాని
నేనూ - ఒక మానవుణ్నే!!!

"సముద్రాల పద్మావతి సుందరం"



తోను ఇద్దరుమిత్రులతోను వచ్చి చేరాడు - ఇన్‌స్పెక్టరు పడకగదిలోకిపోయి చూసేసరికి మంచం మీద నీలిరంగు దుప్పటి మాత్రమే వుంది పక్షి ఎగిరిపోయింది.

పుత్లీ తిన్నగా సుల్తాన్ వున్న స్థలానికి వెళ్ళి చేరింది అక్కడ సుల్తాన్ చాలా కోపంతో వున్నాడు. అతడిచెంతకుచేరి పుత్లీ-"సుల్తాన్ " అంటూ పిలిచింది. అతడేమీ జవాబివ్వలేదు అతణ్ణి ముట్టుకోబోయినప్పుడు విశ్వాస ఘాతకమైన కుక్క ఇక్కడినుండి వెళ్ళిపో " అంటూ ఉరిమాడు. పుత్లీ- ఒక మేరకు జవాబు యిలాగే వస్తుందని వూహించింది సుల్తాన్‌కోపం యింకా అధికం కాసాగింది. ఆమె ప్రియుని హృదయంలో విషబీజాన్ని బాబూఒకరి నాటివుంటాడని ఊహించింది సుల్తాన్‌ను ఏదోవిధంగా సమాధాన పర్చాలనుకొంది. తాను ఎప్పటికైనా సుల్తాన్‌కు చెందినదాన్నే అనే విషయాన్ని నిరూపించాలనుకుంది. దీనికి మార్గమేమిటి ?

పుత్లీ తిరిగి దోపిడీలలో పాల్గొనసాగింది. దొరికిన వారినల్లా ఖతం చేసి వదలింది. ఒకనాడు 25 మైళ్ళు కాలినడకను పోవలసివచ్చింది అందుకామె యేమీ జంకలేదు. సుల్తాన్, అతని అనుచరులు ఆమె సాహసానికి ఆశ్చర్యపోయారు. అనేక మంది పోలీసులనుగూడా హత్యచేసింది.పుత్లీ తనకువరతులుపెట్టి తన్నేస్వీకరించటానికి పూనుకోదలచిన ఇనస్పెక్టరును గూడా వీధిలో నిలబెట్టి కాల్చి చంపింది. సుల్తాన్‌యొక్క సందేహాలు తీరిపోయాయి.

అప్పటికి మాన్‌సింగ్ — రాజామాన్‌సింగ్ జీవించే వున్నాడు. ఇతని శిష్యుడైన లాగన్ ఒక కొత్త దళాన్ని చేర్చాడు సుల్తాన్-లాగన్‌సింగ్-వీరిద్దరుగలిసి లాగన్-సుల్తాన్ దళాన్ని నిర్మించారు. ఈ ఇద్దరు నాయకులు యముడు కాలుడు మాదిరిగా దేశంలోమానవవేటకు.దప్పువేటకుఉపక్రమించారు. పోలీసులు గడగడ లాడసాగారు పుత్లీబాయికి లాగన్‌సింగ్ అంటేపడదు అతని కన్నులు ముఖం అతని చేష్టలు అంటె ఆమెకు ఏవగింపుకలిగేది. లాగన్ సుల్తానుకు మధ్య త్వరలోనే భేదాభిప్రాయాలు యేర్పడుతాయని పుత్లీ విశ్వసించింది ఆరోజుకూడా దగ్గర పడసాగింది.

ఒకనాడు - పుత్లీ యొక్క జీవితంలో ఒక సంఘటన యేర్పడిన రోజు. దీన్ని ఆమె ఎన్నటికీ మరవలేదు విశ్వాస ఘాతకం పిరికితనం అంటె ఏమిటో ఆమె తెలుసుకోగలిగింది. 1955మే 5 వ తేదీన మొరేనాజిల్లాలో న్రాగాపట్టణానికి ప్రక్కగా మున్న అర్జుపుర అనే అరణ్యప్రాంతంలో సుల్తాన్ లాగన్ దళానికి. పోలీసులకు మధ్య పోరాటంజరిగింది అది చాలా భయంకరమైన పోరాటమని చెప్పాలి.

అది మధ్యాహ్నం 12 గంటల సమయం. సుల్తాన్‌కు ప్రేమపాత్రుడైన మదాదీన్ తుపాకీ గుండుకు గురై నేలకొరిగి మరణించటం కండ్లారా చూసింది. పుత్లి బందిపోటువార్లు ఎరుగెత్తడానికే నిశ్చయించుకొన్నారు సుల్తాన్- పుత్లీని పిలిచి తన కొరకు అరణ్యానికి ఆవలి ప్రక్కన ఎదురుచూస్తూ ఉండమని చెప్పాడు ఆమె తిరిగి దేశంలోనికి(తన ఊరు) వెళ్ళిపోతుందేమోనని భయం.

సుల్తాన్ ఒక మెట్టమీద నిల్చునాడు బాబూ లోకరి అతని వెనుకభాగాన నిలిచివున్నాడు సుల్తాన్ పుత్లీని చూడటానికిగాను కొంచెం వెనక్కు తిరిగాడు. ఆ కొద్దిపాటికాలంలోనే లాగన్‌సింగ్ గల్లాతో ఏదో చెప్పుతూ వుండటం పుత్లీ చూసింది. గల్లా తన తుపాకిని ఎత్తి సుల్తాన్‌సింగ్‌ను వెనకవేపునుండి కాల్చాడు సుల్తాన్ ఆ స్థలంలోకి కూలి మరణించాడు. అతడి గుర్రం- బహుదూర్- యజమాని పడిపోవటంచూసి కంఠ్ఠతడితో విలుచుండి పోయింది

పుత్లీకి ఏమీ పాలుపోలేదు. నోరుతెరచి కేక వేయాలనుకొంది కాని-వెనుకనుండి ఎవరో ఆమె నోటిని మూసారు పట్టుకొని బలవంతాన అరణ్యంలోనికి లాగుకుపోయారు దూరంనుండి తుపాకీ శబ్దం వినిపిస్తూనే వుంది

అడవి మధ్యలో పుత్లీ ముఖంపైకి వంచిన ముఖం కనిపించింది ఆమెను ముద్దుపెట్టింది. రెండు చేతులతోను గట్టిగా కౌగలించుకొంది. అది

తీసివేయబడిన ఎడమచేతి మొండెంతో తుపాకిని అదిమి పట్టుకొని ఆమె కాల్చిందని బజీకర్ చెప్పాడు ఇతడి మాటలను ఎవరూ విశ్వసించలేదు. తరువాత వాస్తవం తెలియవచ్చింది. చాలారోజులు గడవకముందే రణాయ్‌పురం అనే చోట యీ దళాన్ని పోలీసువారు ఎదుర్కొన్నారు. వలవేసుకొంటున్న బందిపోటుదళం ఎక్కడివి అక్కడే విడిచిపెట్టి పారిపోయారు. అక్కడ పోలీసులు పుత్లీబాయి వాడే లిప్‌స్టిక్ దొరికింది

తుపాకి దెబ్బతిన్న పుత్ల ఎక్కడికి పోయింది? ఆమె చేతికి ఏ డాక్టరు చికిత్స చేశాడు?- ఈ విషయాలు మాత్రం యింతవరకు ఎవరికీ అంతు చిక్కలేదు ఆమె దెబ్బతగిలిన చేతిని ఆపరేషన్ చేసి చికిత్సచేసిన డాక్టరు చాలా పెద్దవాడై వుండాలి ఆ పని చేసినందుకు ఆ డాక్టరు రూ. 22 000/లు ఫీజును పొందాడు ఒక చేతిని పోగొట్టుకున్నప్పటికిగూడ పుత్లీయొక్క క్రూరత్వం తగ్గలేదు అందుకు మారుగా అది పెరుగుతూనే వచ్చింది.

1957 వ సంవత్సరం డిశంబరు మాసంలో ఆమె దళం 15 000 దోపిడీని జరిపింది భింద్ మొరేనా శివపురి గ్వాలియర్- ఈనాలుగు జిల్లాలలో లాగన్‌దళం గల్లా- పుత్లీదళంవారు విచ్చలవిడిగా తమ కార్యక్రమాన్ని నిర్వహిస్తూవచ్చారు మొదట లాగన్ సింగును ఆటు తరువాత గల్లా- పుత్లీబాయ్ లను మట్టుపెట్టాలని పోలీసులు నిశ్చయించుకున్నారు.

1958 జనవరి 1వ తేదీన కొంతమందిని హత్య చేయటానికి గోందాప్ గ్రామానికి లాగన్‌సింగ్ వస్తున్నాడని వర్తమానం పోలీసువారికి చేరింది. మొరేనా నగరంనుండి పెద్ద పోలీసుదళం ఒకటి గోందాట్ గ్రామం వేపు వెళ్ళసాగింది ఏ విధం గానూ తప్పించుకు పారిపోవటానికి వీలుకాకుండా ముందుగానే హెచ్చరిక చేయబడి దారులన్నీ బంధించవేయబడ్డాయి అడుసే అనే అరణ్య ప్రాంతంలో నేపునియా లేయా, లాన్‌గోపీ మొ గ్రామాలలోగూడా పోలీసులు వుంచబడ్డారు. దరసు అనే గ్రామము దాటిన తరువాత ఒక మైదానం వుంది అది దాటితే అరణ్యం. అడవి ఎల్లలలో కుమారి నదివుంది నదికి అవలి భాగంలో ఒక పోలీసుదళం తయారుగావుంది.

లాగన్ రాకకై పోలీసులు ఎదురుచూస్తున్నారు. అక్కడ యుద్ధం జరిగితే సంబల్ యొక్క సగం పాపం తీరినట్టే పోలీసులు భయాందోళనలతో వున్నారు. హఠాత్తుగా అరణ్యంలోని ఉత్తరభాగమున పదిమంది కన్పించారు వారిలోనుండి ఒకడు ప్రత్యేకంగావిడిపోయి పోలీసులపైకాల్పుటం ప్రారంభించాడు. అతను లాగన్‌సింగ్ కాదని పోలీసులకు తరువాత తెలిసింది అయితే — అతడెవరు? నిర్భయంకరుడైన ఆ వీరుడెవరై వుంటాడు? కమాండర్ కైలాస్‌సింగ్ యొక్క కంఠం పోలీసులకు వినిపించింది. "పుత్లీ ఆమెయే పుత్లీబాయ్, కాల్చండి" అతడికి కూడ ఆశ్చర్యంగానే వుంది. లాగన్‌సింగ్‌కై పన్నిన వలలో పుత్లీ చిక్కుకొంది.

పోరాటం జరుగుతూవుంది కాని ప్రమాదంలో చిక్కుకొన్నామని పుత్లీ గుర్తించాడు. తన దళాన్ని రెండుగా విభజించి పదిమందిని పుత్లీకి సహాయంగా పంపాడు మిగిలిన అయిదుగురితో పోలీసులను ఎదుర్కొన్నాడు-గల్లా. ఆ పరిస్థితులలో నాతని రక్షించటానికి ఎంతో శ్రద్ధ తీసుకొన్నాడు-గల్లా అంత పెద్ద పోలీసుదళాన్ని ఎదుర్కోవటం అసాధ్యమని గుర్తించిన గల్లా-పుత్లీని పారిపొమ్మన్నాడు ఎక్కడికి పారిపోవటం? నాలుపేపులా పోలీసులు వున్నారు. మైదానాన్నిదాటట మనేది అసాధ్యమైన పని. అక్కడ రక్షణకవి లేదు. పుత్లీ అడవిలోనికి పోసాగింది వెంబడిస్తూవస్తున్న పోలీసులను కాల్చుకొంటూనే ఆమె పరుగెత్తసాగింది - అడవిలోనికి. ఆమెకు సహాయంగా వచ్చిన 10 మందిలోను 9 మంది నేల కూలారు. పోలీసులు విడిచిపెట్టటంలేదు. ఇద్దరికీ మధ్యనుండే దూరం తగ్గుతూ వచ్చింది సర్వనాశనానికి కారణభూతమైన సంబల్‌నది వెలి కుమారి నది తన రెండుచేతులను చూపి పుత్లీబాయిని ఆహ్వానిస్తుంది పుత్లీ నదికి చాల సమీపంలోకి వచ్చి చేరింది. అందులోకి దూకేస్తే తప్పించుకొన్నట్టే ఒకనిమిషంలో అవతలఒడ్డును చేరుకో వచ్చును

కుమారి నదిలోనికి పుత్లీ దుమికిందికూడ అతి వేగంగా ఈదుతూవుంది సగందూరం ఈదటం జరిగింది అంతవరకు పోలీసులువచ్చి చేరలేదు పుత్లీకి కాళ్ళు చేతులు అలసిపోయినట్లు కనిపించాయి ఊపిరి కష్టమైంది. ఒకచేతితో యీదటం చాలా యిబ్బందైనది ఆమె తన షరాయిని బొక్కాను నిండిపడిచే మునిగి తేలింది. తిరిగి ఈదింది శరీరమంతా అలసిపోయింది.

అవలిగట్టుకు చేరుకోవటానికి కొద్ది గజాల దూరం మాత్రమే వుంది అప్పుడొక శబ్దం ఆమెకు స్పష్టంగా వినిపించింది. కాల్చండి? తుపాకి గొట్టాలనుండి శరపరంపరంగా తూటాలు ఆమెవేపు దూసుకుపోయాయి. ఏదో ఒకటి తన గుండెలగుండా దూసుకుపోయి వీపునుండి వెలివడినట్లు ఆమెకనిపించింది తన చుట్టూవున్న నది జలాలు ఎరుపెక్కటం కనిపించింది ఆమె చే హత్యచేయబడిన వారి ముఖాలు- తెలిసినవి ఆమె కన్నులముందు కనిపించసాగాయి. కొన్ని కంకాళాలు ఆమెముందు నిలబడి కేరింతలు కొడుతున్నాయి సుల్తాన్ రూపా బాబూలోకరి గల్లా అస్పష్టంగా తారా తర్వాత సురేందర్ సబ్ ఇన్‌స్పెక్టర్- బజీకర్- ఆమె నేత్రాలముందు ఒక క్షణం కనిపించి అదృశ్యమయ్యారు.

కుమారినది మధ్యభాగంలో వుంటూనే దీర్ఘనిద్రకు లోనయింది- పుత్లీబాయ్. అతిఘోరం నదికి అవతలి వడ్డునవున్న పోలీసులు నదిలోనికి దిగి పుత్లీని పట్టుకుచేర్చారు ఆమె అభయాన్ని కోరుతూవస్తే- కుమారినది ఒడ్డున కాలుదు ఆమెకై ఎదురు కాచుకొని వున్నారు.

మొరేనా నగరానికి వేలకొలది ప్రజలు పుత్లీబాయిని చూడటానికి పోయారు

సంబల్ అరణ్యజీవం ఆణిగిపోయింది- గజ్జెల సవ్వడి మణిగిపోయింది- సారంగితంతులు తెగిపోయాయి- తబలా తాళం తప్పింది- పుత్లీ కథ అంతటితో సమాప్తమైంది. ★

తెలుగులో మరింకో రచయిత కన్న సమాజాన్ని ఎక్స్‌రే తీసినంత స్పష్టంగా చూపగా, ఇతివృత్త వైవిధ్యంతో చూపగల
రావి శ్రీమన్నారాయణ
సరికొత్త నవలలు
ప్రతి నవలకు మరింకెవ్వరు ఇవ్వలేని 6 రంగుల ముఖచిత్రం
ఒక్కో నవల వెల రు 5/-
హనీమూన్
మహామేధావి
నిప్పులాటమనిషి
ఎందరోభక్తులు!
లేడీ టైపిస్టు
పాఠకులకు
ప్రత్యేక తగ్గింపు ధర!
వి.పి పోస్టేజీతో సహా ప్రతి నవలయినా రు.4/- కోరుకున్న ఏ 3 నవలలయినా రు.10/-లు మాత్రమే!
నేడే వ్రాయండి!
ప్రతాప్ పబ్లికేషన్స్
* విజయవాడ-4